అక్షరార్చన
AKSHARARCHANA

# మట్టి చెట్టు – పాఠ్య ప్రణాళిక

పాఠంపేరు: మట్టి చెట్టు (స్వగతం/స్కెచ్)

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 16



N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

**సాధించాల్సిన సామార్థ్యాలు:-**

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని స్వగత రూప కథను సహానుభూతితో చదివించి, సొంతమాటల్లో చెప్పించడం.మాతృభాషలో నే ఎక్కువగా మాట్లాడించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని కథను మరియూ ఇచ్చిన అంశాన్ని సమగ్రంగా చదివి అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.పర్యావరణ పరిరక్షణ, భూత దయ పట్ల అవగాహన కలిగి బాధ్యతతో ప్రవర్తిస్తారు.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: గోపీచంద్ కథలను చదవాలనే ఆసక్తిని పెంచుకుంటారు.ఏదైనా ఒక జంతువు,చెట్టు మొదలైన అంశాలపైనా స్వాగతాలను రాస్తారు.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు పునశ్చరణనురాయగల్గడం,పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం. సకర్మక – అకర్మక క్రియలు, ఇత్వసంధి గురించి తెలుసుకుంటారు.

VII.ప్రాజెక్టు పని: చుట్టూ ఉన్న పరిసరాలలోని మానవులకు మేలుచేసే (వేప/రావి/తులసి/తుమ్మ) ఏమైన చెట్ల చిత్రాలు గీసి. దాని గురించి వివరాలు సేకరించడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

నిత్యం మన పరిసరాలలో చెట్లు,జంతువులు,పక్షులు వంటి మూగజీవాలను చూస్తుంటాము. వాటికి కూడా కొన్ని ఆలోచనలు - అనుభవాలు –అనుభూతులు ఉంటాయి. వాటిని అవి తమ మాటల్లో వివరిస్తే ఎలా ఉంటుందో విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.



అ) ప్రక్రియ : స్వగతం/స్కెచ్

* స్వగతం అనగా తనలో తాను మాట్లాడుకోవడముగాని, తనగురించి తాను మాట్లాడుకోవడముగాని,ఇతరులకు తన విషయాలను,అనుభవాలను తెలియజేయడముకావచ్చు. త్రిపురనేని గోపిచంద్ తను రాసిన కథలను స్కెచ్ లు గా పేర్కొన్నారు.

* ఒక పాత్రనుగాని, సన్నివేశాన్నిగాని,వాతావరణాన్నిగాని, ఒక అనుభవాన్నిగాని,మానసిక స్థితినిగాని సంగ్రహంగా, చక్కని శిల్పంతో చిత్రించడమే స్కెచ్. వీటిని చిత్రకళలో స్కెచ్ తో పోల్చవచ్చు.

ఆ) ఆధారం : త్రిపురనేని గోపిచంద్ రాసిన 'మాకు ఉన్నాయి స్వాగతాలు' లోనిది.

ఇ) ప్రత్యేకత : ప్రస్తుత పాఠ్యాంశము 'మఱ్ఱిచెట్టు' ఆధునిక జీవితములో వచ్చిన మార్పుల వల్ల తన పరిస్థితుల్లో వచ్చిన మార్పులను పాఠకులకు తెలియజేస్తుంది. పర్యావరణచైతన్యం కూడా పాఠ్యాంశంలో ప్రధానాంశం.

. ఈ) సాధించే సామర్థ్యాలు:

1. స్వగత రూప కథలను సహానుభూతితో చదివించడం, పర్యావరణ పరిరక్షణ, భూతదయ పట్ల అవగాహనను కలిగించడము.
2. పాఠంలో సూచించిన అంశాలను గురించి అవగాహనతో మాట్లాడడము,రాయగలగడము.
3. గోపీచంద్ కథలను చదవాలనే ఆసక్తినిపెంపొందించి గ్రంథాలయాన్ని ఉపయోగించుకొనేలా చేయడము.
4. పాఠంద్వార నేర్చుకున్న పదజాలం,సకర్మక –అకర్మక క్రియలు,ఇత్వసంధి మొ.న వ్యాకరణాంశాలను నేర్చుకొనుట.

ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ. త్రిపురనేని గోపిచంద్ రాసిన 'మాకు ఉన్నాయి స్వాగతాలు', తెలుగు బాట -౬. తెలుగు నిఘంటువు, పెద్దబాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | <u>వినడం – ఆలోచించి మాట్లాడడం</u><br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | <u>1. ఉపోద్ఘాతం-పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br><u>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం</u><br><br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను. చెట్లు,పక్షులు,జంతువులు కూడా ప్రాణులే కదా! వాటికి బాధలు,కష్టాలు ఉంటాయా? తమ మనోగతాలను మాటల రూపంలో మనతో మాట్లాడితే!!...ఈ సందర్భాన్ని తెలియజేసే కథను తెలుసుకుందాం !<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br><u>2. బోధన,చర్చ - అవగాహన</u><br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*స్వగతం ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>మట్టి చెట్టు<br><br><u>స్వగతం –ప్రక్రియ</u><br><br>**1. స్వగతం** అనగా తనలో తాను మాట్లాడుకోవడము గాని, తనగురించి తాను మాట్లాడుకోవడముగాని, ఇతరులకు తన విషయాలను, అనుభవాలను తెలియజేయడము కావచ్చు.<br><br>2. * ఒక పాత్రనుగాని, సన్నివేశాన్నిగాని, వాతావరణాన్నిగాని, ఒక అనుభవాన్నిగాని, మానసిక స్థితినిగాని సంగ్రహంగా, చక్కని శిల్పంతో చిత్రించడమే స్కెచ్. వీటిని చిత్రకళలో స్కెచ్ తో పోల్చవచ్చు. | 1. చిత్రాన్ని గమనించండి.మాట్లాడండి<br><br><u>ఇంటి పని .</u><br>1.స్వగతం అంటే ఏమిటి?<br>2.మీరు పెంచుతున్న ఒక చెట్టు గురించి రాయండి.<br><br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ<br>పీరియడ్ | పాఠం చిత్రాల పరిశీలన –<br>విషయాన్ని ఊహించి<br>చెప్పడం. | **1. ఉపోద్ఘాతం**<br>**పలకరింపు:**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>**పునశ్చరణ:** ఇంటి పనిని పరిశీలించి<br>దోషాలను సవరిస్తాను.<br>i) చిత్రాల గురించి మాట్లాడడం<br>పాఠం లోని చిత్రాలను పరిశీలింపజేస్తాను.<br>విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>తరగతి కృత్యంగా ఒక్కొక్క విద్యార్థిచే<br>మాట్లాడిస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే<br>చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br> | 1. మొదటి చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>వాళ్ళు ఏమిచేస్తున్నారు?<br>2. రెండవ చిత్రంలో పిల్లలు ఏమిచేస్తున్నారు?<br>వారు ఆడే ఆటలేమిటి?<br>3. మూడవ చిత్రంలో కులీ ఏమిచేస్తున్నాడు?<br>4.మీరెప్పుడైనా ఇలాంటి పరిస్థితిని చూశారా ?<br>సంఘటనను చూస్తే మీకేమనిపించింది?<br><br>**ఇంటి పని .**<br>1.మీ పెద్దలు చెట్లను నరుకుతారా? ఎందుకు<br>ఆలాచేస్తారో రాయండి.<br>2. చెట్ల వలన ఉపయోగాలను తెల్పండి |

## మూడవ సోపానము

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>నేనిప్పుడు చెరువు గట్టుమీద మొద్దునై పడి ఉన్నాను..........<br>ఈ కోరిక కూడా నేను తెచ్చిపెట్టుకుంది కాదు. నా స్వభావంలో ఉంది.<br><br>(పేజీ నెం: 34 & 35 పేరా:1-8) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br> | 1. మఱ్ఱి చెట్టు క్రింద రైతులు ఏమిచేసేవారు?<br>జ) కబుర్లు చెప్పుకుంటూ, ముఖామార్జన చేసుకుంటారు.<br>2. క్లబ్బుల్లో ఏమి ఉంటాయి ?<br>జ) ఆటలు,ఫ్యానులు,ప్రపంచంలో జరిగే సంగతులపై చర్చలు.<br>3. మఱ్ఱి చెట్టు బ్రతుకు గురించి చెప్పండి.<br>జ) మఱ్ఱి చెట్టు బ్రతుకులో స్వార్థం ఉండదు.తనకు ఇతరులకు సహాయపడటమే తెలుసు.అది తన స్వభావమే కాని తెచ్చిపెట్టుకుంది కాదు<br><br>1.ఋణం = అప్పు<br>2.కశ్మలం = మురికి<br>అర్థించు=యాచించు (సొంత వాక్యం వ్రాయండి)<br>* కష్టించి పనిచేయాలేకానీ యాచన చేయరాదు<br><br>**ఇంటి పని:**<br>1.మఱ్ఱి చెట్టు ఉపయోగాలను రాయుము<br>2.మీ గ్రామంలో ఊరి మద్యలో ఉన్న చెట్టు గురించి రాయండి? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>నా నీడన మనుష్యులు ............<br>..........................................<br>సంచిలో వేసుకుని వెళ్లిపోయాడు, ఆ పిట్టలవాడు.<br><br>(పేజీ నెం: 35 & 37 పేరా:: 9 -19) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br>మఱ్ఱి చెట్టు<br><br><br>మఱ్ఱి కాయలు | 1. మఱ్ఱిచెట్టు నీడన మనుష్యులు దేని గురించి మాట్లాడుకుంటారు ?<br>జ) హక్కుల గురించి<br>2. గొప్పగా మాట్లాడుతున్న వ్యక్తికి ఏమి జరిగింది?<br>జ) గురిచూసి ఆ వ్యక్తి మీద కాకి ఠక్కున రెట్ట వేసింది<br>3. పిట్టలు కొట్టేవాని చేతులో ఏమి ఉంది?<br>జ) పిట్టలు కొట్టేవాని చేతిలో కొనకూ పదునైన బాకు కట్టిన ఒక పెద్ద వాసాం ఉంది.<br><br>**ఇంటి పని:**<br>1.మఱ్ఱిచెట్టు క్రింద మనుష్యులు ఏవిధంగా విశ్రాంతి తీసుకుంటారు?<br>జ) ......................<br>2.మఱ్ఱిచెట్టు క్రింద జరిగిన హాస్య సంఘటనను రాయండి.?<br>జ) ......................<br>3మఱ్ఱిచెట్టు తనమీద ఆశ్రయం పొందుతున్న పిట్టలను కాపాడటానికి చేసిన ప్రయత్నం ఏమిటి?<br>జ)............................. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ<br>పీరియడ్ | ఇదంతా చూస్తూ నిలబడిపోయాను<br>.............................................<br>.............................................<br>ప్రయత్నించడమే నా ధర్మం<br><br>(పేజీ నెం: 37 - 39<br>పేరా:: 20 -31)<br><br>(పాఠ్యాంశం పెద్దది కావున సమయాన్ని అనుసరించి పాఠ్యాంశ బోధనకు పీరియడ్ల సంఖ్యను పెంచుకుంటాను) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* * ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br>**అర్థాలు**<br>ఋణం = అప్పు<br>కశ్మలం = మురికి<br>అర్థించు = యాచించు<br>లక్షణం = గుర్తు<br>కబుర్లు = ముచ్చట్లు<br>ముఖమార్జనం = ముఖాన్ని శుభ్రపరచడం<br>ఆశ్రయం =ఆధారం<br>అపేక్ష = కోరిక<br><br><br> | 1.గ్రామపంచాయితీ ప్రసిడెంట్ పేరేమిటి?<br>జ) నరసింహులు<br>2. మట్టిచెట్టు పాలు,కాయలు ఎందుకు ఉపయోగపడతాయి?<br>జ) జబ్బులను నయం చేయడానికి<br>3. భోజనం చేయడానికి చెట్టులో ఉపయోగపడేది ఏమిటి?<br>జ) ఆకులు<br>4. తన ప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పాలంది?<br>జ)భగవంతుడు<br>**ఇంటి పని:**<br>1. నరసింహులు చిన్నతనంలో ఎలా ఉండేవాడు?<br>జ)...................................<br>2. నరసింహులు ప్రసిడెంట్ అయ్యాక తీసుకున్న నిర్ణయంఏమిటి?<br>జ)...................................<br>3. మట్టిచెట్టు ఉపయోగాలను రాయండి?<br>జ)................................ |

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ<br>పీరియడ్ | రచయిత పరిచయం<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా రచయితఎవరో గుర్తించి చెప్పమంటాను<br>రచయిత పరిచయం-చదివించుట - వివరణ<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని రచయిత పరిచయాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>* రచయిత గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>త్రిపురనేని గోపిచంద్ (08 .09.1910 -02.11.1962)<br>రచనలు: ధర్మవడ్డీ, మమకారం,తండ్రులు కొడుకులు, మాకూ ఉన్నాయి స్వగతాలు,పోస్టు చేయని ఉత్తరాలు, పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా.<br>అవార్డులు : కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు | 1. ప్రస్తుత పాఠ్యభాగ రాచయిత పేరేమిటి??<br>జ) త్రిపురనేని గోపిచంద్ .<br>2. పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామాకు వచ్చిన పురస్కారం ఏమిటి?<br>జ) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం<br>**ఇంటి పని:**<br>త్రిపురనేని గోపిచంద్ గారి ఇతర రచనలను తెల్పండి.<br>....................................<br>రచయిత వివరాలు తెల్పుతు ఒక చార్టును తయారుచేయుము. |

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047

# 5 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>ఉక్తలేఖనం<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | ఋణం,కశ్మలం,రహస్యం,గ్రామస్తులు<br>..మొ.వి.<br>**ఇంటి పని:**<br>* తప్పుగా రాసిన పదాలను సరిచేసి రాసి మరలా దోషాలు లేకుండా రాయుటకు సాధన చేయండి.<br>పదాలకు అర్థాలను తెలుసుకొని సొంతవాక్యాలను రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశ సంబధిత ప్రశ్నలను అడగడం ద్వారా పాఠం అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>3.తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4.విద్యార్థులు చెప్పిన సమాధానాలను క్రోడీకరించడం<br>5. వచనం ను చదివించి ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**వచనాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి**<br><br>స్వామి వివేకానంద అమెరికా, బ్రిటన్ వంటి సంపన్నదేశాలనుదర్శించారు.<br>భారతదేశానికి తిరిగి ప్రయాణమైనప్పుడు అక్కడి పత్రికా విలేఖరులు “మీ మాతృ భూమి పట్ల మీ అభిప్రాయం ఏమిటి?” అని ప్రశ్నించారు. దానికి సమాధానంగా “ నా దేశాన్ని లోగడ ప్రేమించాను.కాని నాకు ఇప్పుడు భారతభూమిలోని ప్రతి ధూళి కణం పవిత్రమైనది. అది నాకొక తీర్థస్థానం” అని సగర్వంగా చెప్తారు. ఈవిధంగా కనిపెంచిన తల్లిమీద ఎలాంటి మాతృభావన ఉంటుందో మనకు జన్మభూమి అయిన మన దేశం మీద అలాంటిమాతృభావనే కల్గి ఉండాలని తన ఉద్దేశ్యాన్ని ప్రకటించారు. | 1. మానవులకు మేలుచేసే చెట్లు/జంతువులు/పక్షుల గురించి చెప్పండి.<br>2. మీరు చూసిన/విన్న బాధ/సంతోషం గురించి చెప్పండి?<br>3.మఱ్ఱిచెట్టు నిస్వార్థ బుద్దితో మానవులకు,పక్షులకు ఎలాంటి సహాయాన్ని అందిస్తుందో తెల్పండి?<br>**వచనం పై ప్రశ్నలు**<br>అ) వివేకానందుణ్ణి పరాయిదేశంలో విలేఖరులు ఏమని ప్రశ్నించారు ?<br>.......................................................<br>ఆ) విలేఖరుల ప్రశ్నకు ఇచ్చిన సమాధానం ఏమిటి?<br>.......................................................<br>ఇ) మాతృభావన ఎవరి ఎడల కలిగి ఉండాలి?<br>.......................................................<br>ఈ) వచనాన్ని చదివి శీర్షిక నిర్ణయించండి.<br>.......................................................<br>**ఇంటి పని:**<br>* మనుషులకు మేలుచేసే ఒక చెట్టు గురించి రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br><br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | i) మఱ్ఱి చెట్టు చెప్పిన నవ్వు తెప్పించే సంఘటన ఏది?<br>Ii) పక్షి కథను గురించి మఱ్ఱిచెట్టు ఏమి చెప్పింది?<br>iii) నరసింహులు బాల్యాన్ని గురించి మఱ్ఱిచెట్టు ఏమని నెమరు వేసుకుంది?<br><br>**ఇంటి పని:**<br>* చర్చించిన లఘుప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) ౯866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**<u>సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు</u>**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | i) మఱ్ఱిచెట్టు హక్కులను గురించి మాట్లాడవలసి వచ్చిన సందర్భాన్ని వివరించండి<br>ii)మఱ్ఱిచెట్టు తనకు –గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ మాటల్లో రాయండి<br><u>సృజనాత్మకత</u><br>iii) మానవుల వలె చెట్లు /పక్షులు/జంతువులు మాట్లాడగలిగితే ఎలావుంటుందో మీ మాటల్లో వివరించండి<br><br>**<u>ఇంటి పని:</u>**<br>* చర్చించిన వ్యాస ప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br>* మనసులోని అభిప్రాయాన్ని రాసే విధానాన్ని సాధన చేయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామర్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.సొంత వాక్యాలకు జవాబులు రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.గాల్వన్ లోయలో కల్నల్ సంతోష్ బాబు ధైర్య సాహసాలకు చైనా సైన్యం విస్తుత పోయింది..<br>విస్తుతపోవు = ఆశ్చర్యపోవు<br>**పర్యాయ పదాలు**<br>1. నెపం = వంక , కారణం<br>**ప్రకృతి – వికృతి**<br>హృదయం – ఎద<br>**సొంతవాక్యాలు**<br>సీత,సావిత్రి కబుర్లు చెప్పుకుంటున్నారు.<br>**అర్థ –సందర్భం**<br>1. కాలక్షేపం = సమయాన్ని వృధాగా గడుపుట | **ఇంటి పని:**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1.జడివానతో వీచే పెనుగాలి చెట్లను పెళ్లగిస్తుంది.<br>...............................................<br>2.దండకారణ్యంలో రాముని సత్తువ రాక్షసులను వణికించింది<br>. ..............................................<br>3.2025 నాటికి భాII దే ఇదమిద్ధంగా విశ్వగురుస్థానాన్ని చేరుతుంది..<br>...............................................<br>*క్రింది పదాలకు పర్యాయపదాలు రాయండి<br>1. ఆశ్రయం :............................<br>2.ఆపేక్ష :................................<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. హృదయం ( ) (అ) సత్తువ<br>2. నిభ ( ) (ఆ ) ఎద<br>3. సత్వము ( ) (ఇ) పత్తనం<br>4. పట్టణము ( ) (ఈ) నెపము<br>*కింది వాక్యాలకు సొంతవాక్యాలు రాయండి.<br>1.మనసులో పెట్టుకొను-తరతరాలు-విశ్రాంతి – చీటికి మాటికి – చూడముచ్చట - ............<br>* క్రింది పదాలు ఏ అర్థ –సందర్భంలో ఉపయోగిస్తారో తెలుసుకోండి.<br>1.హృదయ విదారకం =................ |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ<br>పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><br>సామార్థ్యాల సాధన . కర్మ - సకర్మకం – అకర్మకం<br><br>1.కర్మను గురించి వివరణ చేస్తాను.<br>2.వాక్యాలలోని సకర్మక –అకర్మక పదాలను గుర్తింపజేస్తాను..<br>3.తరగతి చర్చ ద్వారా పూర్వ పరస్వరాలపై అవగాహనను కల్పిస్తాను..<br>4. నోటు పుస్తకంలో నియోజనాలను రాయిస్తాను<br>5.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్ ,వ్యాకరణబోధిని<br><br>కర్మ – వివరణ<br>క్రియకు ముందు భాగంలో ఎవరిని ? దేనిని? వేనిని ? అని ప్రశ్నిస్తేవచ్చే జవాబే 'కర్మ'<br>కర్మకు చివర ద్వితీయా విభక్తి ప్రత్యయమైన ని/ను చేరాటాన్ని గమనిస్తాము.<br>ఉదా: 1. వాల్మీకి సంస్కృతంలో రామాయణాన్ని రచించాడు<br>వాల్మీకి దేనిని రచించారు ? – రామాయణాన్ని<br>ఉదా: 2. పోతన తెలుగులో భాగవతాన్ని రచించారు<br>పోతన తెలుగులో దేనిని రచించారు ? – భాగవతాన్ని<br><br>గీతగీసిన పదాలను విడదీయండి.<br>1. వాల్మీకి సంస్కృతంలో రామాయణాన్ని రచించాడు<br>1.రామాయణాన్ని = రామాయణము +ని<br>పూర్వపదం పరపదం<br>1.భారతాన్ని = భారతము +ని → ద్వితీయా విభక్తి<br><br>ద్వితీయా విభక్తి<br>నిన్ ,నున్,లన్,కూర్చి,గుఱించి | ఇంటి పని:<br>*కింది వాక్యాలను చదవండి<br>2. ఎఱ్ఱన తెలుగులో హరివంశాన్ని రాశాడు<br>3. పోతన తెలుగులోభాగవతాన్ని రాశాడు<br>కర్మపదాలను గుర్తించండి.<br>కొన్ని వాక్యాలను రాసి కర్మను గుర్తించండి.<br><br><br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన . కర్మ - సకర్మకం – అకర్మకం**<br><br>1.కర్మను గురించి వివరణ చేస్తాను.<br>2.వాక్యాలలోని సకర్మక –అకర్మక పదాలను గుర్తింపజేస్తాను..<br>3.తరగతి చర్చ ద్వారా పూర్వ పరస్వరాలపై అవగాహనను కల్పిస్తాను..<br>4. నోటు పుస్తకంలో నియోజనాలను రాయిస్తాను<br>5..కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>6..దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం,వ్యాకరణబోధిని<br><br>సకర్మకం – అకర్మకం<br>క్రియకు ముందు భాగంలో ఎవరిని ? దేనిని? వేనిని? అని ప్రశ్నిస్తేవచ్చే జవాబే ‘కర్మ ‘ .<br>కర్మను కలిగి ఉన్న వాక్యాలను ‘సకర్మకాలు’ అంటారు.<br>ఉదా: కౌసల్య రాముని చూసి సంతోషించింది<br>కౌసల్య ఎవరిని చూసి సంతోషించింది?<br>జవాబు: రాముని (కాబట్టి ఈ వాక్యం సకర్మకం)<br>క్రియకు ముందు భాగంలో ఎవరిని ? దేనిని? వేనిని? అని ప్రశ్నించినా సమాధానం రాదు. .<br>కర్మలేని వాక్యాలను ‘అకర్మకాలు’ అంటారు.<br>ఉదా : ధశరధుడు మరణించాడు<br><br>ఇక్కడ క్రియను ప్రశ్నించినా సమాధానం రాదు. కాబట్టి ఇది అకర్మక వాక్యం | **ఇంటి పని:**<br><br>క్రింది వాక్యాలను చదివి సకర్మక –అకర్మక వాక్యాలను విడదీసి రాయండి.<br>1. నేను చెరువు గట్టునే పుట్టాను.<br>2. నేను దగ్గరలో ఉన్న ఆకులతో ఆమెను కప్పడానికి ప్రయత్నించాను.<br>3. పక్షి కేరుమని అరిచింది.<br>4. పిట్టలు కొట్టేవాడు పక్షి కడుపును పొడిచాడు.<br>సకర్మక వాక్యాలు<br>1.........................................<br>2..........................................<br>3...........................................<br><br>అకర్మక వాక్యాలు<br>1.........................................<br>2..........................................<br>3...........................................<br><br>-prepared by N.పార్ధ సారధి. S.A (TEL)<br>9866647047 |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన - ఇత్వసంధి .**<br>1.సంధిని గురించి వివరణ చేస్తాను.<br>2.ఇత్వ సంధి పట్ల అవగాహన కల్పిస్తాను.<br>3.తరగతి చర్చ ద్వారా పూర్వ పరస్వరాలపై అవగాహనను కల్పిస్తాను..<br>4. నోటు పుస్తకంలో నియోజనాలను రాయిస్తాను<br>5.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, చార్టు,పాఠ్యపుస్తకం, బాలవ్యాకరణం<br><br> | **ఇంటి పని:**<br>**క్రింది వాక్యాలను పరిశీలించండి**<br>1.కొండపల్లి విహార యాత్రకు వెళ్ళి ఏమేమి కొన్నారు<br>2.మంచినెంచువారు మానవులే?<br>3.మంచి కొంచెం చేసినా పదింతలు ఫలితాన్ని ఇస్తుంది<br>4. సిరిగల వానికెయ్యడల చేసినా మేలు నిష్ఫలం<br>* గీత గీసిన పదాలను విడదీయండి<br>1.ఏమేమి=..........+.................<br>2.మంచినెంచు=..................+..................<br>3.పదింతలు=....................+....................<br>4.వానికేయ్యడల=...............+...................<br>* క్రింది పదాలను విడదీసి పూర్వ స్వరాన్ని గమనించండి.<br>1. అమ్మగారింట్లో =...............+.....................<br>2.అత్తగారింట్లో = .....................+.................<br>3.చేతికందేడు =.....................+.................<br>4. చిన్నదైనా=.......................+..................<br>5.లేనిదంటు=.....................+......................<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

# 9వ సోపానం

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.చుట్టూ ఉన్న పరిసరాలలోని మానవులకు మేలుచేసే (వేప/రావి/తులసి/తుమ్మ) ఏమైన చెట్ల చిత్రాలు గీయించి దాని గురించి రాయిస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br>ప్రాజెక్టు వర్క్ ప్రదర్శన -<br><br>మారేడు చెట్టు<br>దీనికి మరొక పేరు 'బిల్వము'. ఇది 8 నుండి 9 మీటర్ల వరకు ఎత్తు పెరుగుతుంది. ఈ చెట్టు కాయలు చాలా గట్టిగా ఉంటాయి. కాయల గుజ్జు తేనెతో కలిపి తీసుకుంటే జ్వరము తగ్గుతుంది. మొలలు,చక్కెర వ్యాధికి ఈ చెట్టు కాయల గుజ్జు అద్భుతంగా పనిచేస్తుంది. దీనియందు క్యాల్షియం,ఫాస్ఫరస్, ఐరన్,B,C విటమిన్లు పుష్కలంగా ఉంటాయి........<br>మారేడు కాయ<br><br><br>మారేడు ఆకు (బిల్వ పత్రం)<br>(పై విధంగా ప్రాజెక్ట్ వర్క్ చేయించి ప్రదర్శింపజేస్తాను) | **ఇంటి పని:**<br>* చుట్టూ ఉన్న పరిసరాలలోని మానవులకు మేలుచేసే (వేప/రావి/తులసి/తుమ్మ) ఏమైన చెట్ల చిత్రాలు గీయండి. దాని గురించి రాయండి.<br>( రెండవ మూల్యాంకనం)<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 16 వ పీరియడ్ | నీతి పద్యం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – నీతి పద్యం**<br>1. నీతి పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>4. కీలకాంశాలను, పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>5. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్లబల్ల<br>మేలైనను గీడైనను<br>శీలవతీ! మనుజుడెద్ది సేయు బరులకు<br>వాలయంబుగ నది ఫల<br>కాలంబున గుడచు వేరుగలుగదు చెప్పమా!<br>**భావం** : ఓ సదాచార సంపన్నురాలా! మానవుడు ఇంకొకరికి మేలుచేసినా, కీడుచేసినా దానికి సంబంధించిన ఫలితాన్ని అనుభవించి తీరతాడు. ఫలితం అనుభవించుటలో ఇంకో విధంగా జరగనే జరగదు. | **ఇంటి పని:**<br>మీకు నచ్చిన ఏదైనా ఒక నీతి పద్యాన్ని నేర్చుకుని చెప్పండి<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 16 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ప్రాజెక్ట్ వర్కు ను మూల్యాంకనం చేసి సూచనలను చేస్తాను. మూడవ మూల్యాంకనానికి ఏర్పాట్లు చేసుకొంటాను.<br><u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం | <br>- రూపకల్పన<br>ఎస్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు (తెలుగు)<br>9866647047 |

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*



*మీ విలువైన సలహాలు సూచనలు అందించగలరని మనవి. – అక్షరార్చన .కామ్.*